క్లుప్తంగా

మోదీ దిష్టిబొమ్మ దహనం



వనపర్తి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కించపరుస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేసిన వాఖ్యలను నిరసనగా శనివారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి రాజీవ్‌చౌక్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని రావణుడితో పోల్చుతూ వాఖ్యలు చేయటం సరికాదని, బీజేపీ అధికారిక వెబ్‌సైట్‌లో దానికి సంబంధించిన పోస్టర్ తయారు చేసి సోషియల్ మీడియోలో రెచ్చగొట్టేలా పోస్టులు చేయటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. వెంటనే పోస్టర్ తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కదిరె రాములు, సమ్మద్, వెంకటేష్, ఎల్లయ్య, యాదగిరి, రఘు, రాధాకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్, వెంకటేష్, సత్యశీలారెడ్డి, చీర్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించండి



మదనాపురం: గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఎంపీపీ పద్మావతి భగీరథ అధికారులకు సూచించారు. శనివారం ఎంపీపీ పద్మావతి అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభలో ముందుగా ఎజెండాను ఎంపీపీ చదివి వినిపించారు. అనంతరం జెడ్పీటీసీ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పెయింటింగ్ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, సత్వరమే పూర్తి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఇరిగేషన్ అధికారులు బాధ్యతగా పనిచేయాలని, అజ్జకొల్లులో మంజూరైన అంగన్‌వాడీ భవన నిర్మాణం పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేంద్ర, డీటీ అశోక్, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మందాపూర్‌లో కొండచిలువ లభ్యం



పాన్‌గల్: మండలంలోని మాందాపూర్‌లో శనివారం పెద్ద కొండచిలువ లభ్యమైంది. గ్రామ శివారులో ఉన్న ఈరన్న చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు పక్షుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో(వలలో) కొండ చిలువ చిక్కుకుంది. దీన్ని చూసిన రైతులు రాజు, చంద్రశేఖర్ విషయాన్ని స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణాసాగర్‌కు సమాచారం ఇచ్చారు. తన బృందంతో గ్రామానికి చేరుకొని 10 ఫీట్ల పొడువు 12 కేజీల బరువు ఉన్న కొండ చిలువను వలతో పైకి తీసుకువచ్చారు. కొండచిలువకు చుట్టుకున్న ఉచ్చుతీగలను తొలగించి కాపాడారు. ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ బాలకిష్టమ్మ సూచన మేరకు అటవీ ప్రాంతంలో కొండ చిలువను వదిలివేసినట్లు ఆయన పేర్కొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎంఆర్ కళాశాలలో శనివారం విద్యార్థుల సమస్యలపై విద్యార్థి వింగ్ ఇన్‌చార్జి శివ అవగాహన కల్పించారు. ఈ నెల 9న నిర్వహించే డీఎస్పీ ఎస్‌డబ్ల్యూ విద్యార్థి వింగ్ ఆవిర్భావ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అశోక్, రామకృష్ణ, సూర్యప్రకాష్, శ్రావణి, భావన, మానస, విజయ్, కుమార్ ఉన్నారు.

అప్‌డేట్ చేసుకోవాలి

కొత్తకోట రూరల్: పీఎం కిసాన్ కేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా సూచించారు. పెండింగ్‌లో ఉంటే పీఎం కిసాన్ డబ్బులు రావని, రైతులు నష్టపోతారని, మీసేవా కేంద్రాల వద్దకు వెళ్లి అప్‌డేట్ చేసుకుంటే వచ్చే సీజన్‌లో డబ్బులు వస్తాయన్నారు.

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

పెబ్బేరు రూరల్: అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె విరమించేలా ప్రభుత్వం చొరవ చూపాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. వీరితో పాటు పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట శనివారం ఆశావర్కర్లు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, భానుప్రసాద్, గాలెన్న, తిరుపతయ్య, సొప్పరి రమేష్, తోటరవి, నారాయణ, రాముడు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

- జీపీ భవనాలు, సీసీ, బీటీ రోడ్లకు భూమిపూజ
- బతుకమ్మ చీరల పంపిణీ
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



దంతనూరు వద్ద సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. దంతనూరులో రూ.20 లక్షలతో నిర్మాణం చేసిన సీసీ రోడ్డును ప్రారంభించడంతో పాటు రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి, రూ.2.15 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. గోవిందహళ్లిలో రూ.25 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, రూ.20 లక్షలతో నిర్మించనున్న జీపీ భవనానికి భూమిపూజ, రూ.12 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించారు. నిల్వీడి, నర్సింగాపూర్‌లో రూ 3.2 కోట్లతో నిర్మించిన 60 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం రూ.1.37 కోట్లతో మంజూరైన నర్సింగాపూర్ బీటీ రోడ్డు పునరుద్ధరణ, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న జీపీ భవనం పనులను ప్రారంభించారు. కొన్నూరులో రూ 20 లక్షలతో నిర్మాణం చేయనున్న జీపీ భవనం, రూ.20 లక్షలతో నిర్మాణం చేయనున్న హెల్త్ సబ్ సెంటర్‌కు ఆయన భూమిపూజ చేశారు. రూ.20 లక్షలతో చేపట్టనున్న జీపీ భవనం , రూ.12లక్షలతో వాల్మీకి భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా తాము అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి చేశామని, వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు. కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను శాలువాతో సన్మానించారు. అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ యాదమ్మ, సర్పంచులు శ్రావణి, కోట్ల రాములమ్మ, అనిత, కృష్ణ, తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ నాగేంద్రం, పంచాయతీరాజ్ ఏఈ నరేష్, కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మండల పరిషత్ కార్యాలయంలోని ప్రొ. జయశంకర్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో మండలంలోని 103 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్ల పెళ్లి నుంచి ప్రసవం జరిగే వరకు ప్రభుత్వం సాయం అందిస్తుందని తెలిపారు. 2014కు ముందు, తర్వాత గ్రామాలు ఎలా అభివృద్ధి చెందాయో ప్రజలు అర్థం చేసుకోవాలని.. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో లేవన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్నలా, బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని.. ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, తహసీల్దార్ బాల్‌రెడ్డి, ఎంపీడీఓ కృష్ణయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు అల్లబాషా, బీఆర్‌ఎస్ నాయకులు భీంరెడ్డి, గాడీల ప్రశాంత్, బాబురెడ్డి, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు

- ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో జిల్లాలో మంత్రి, ఎమ్మెల్యేల సుడిగాలి పర్యటనలు
- ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల జోరు

వనపర్తి: అసెంబ్లీ ఎన్నికల షెడ్యుల్ విడుదల కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా అధికార పార్టీ నేతల ప్రారంభోత్సవ, శంకుస్థాపనల కార్యక్రమాల జోరందుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా 72 గంటల వ్యవధిలో 150కి పైగా అభివృద్ధి కార్యక్రమాల్లో నేతలు పాల్గొనటం గమనార్హం. నిధులు మంజూరై శంకుస్థాపన చేయాల్సిన అభివృద్ధి పనులు, ఇది వరకే పూర్తి స్థాయి పనులు చేసిన వాటికి ప్రారంభోత్సవాలను చేస్తూ.. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం తీసుకొచ్చినట్లు నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గం, వనపర్తి జిల్లాతో పాటు ఇతర జిల్లాలోనూ.. అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ.. మూడు రోజుల్లో వందకు పైగా పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపను చేసి రికార్డు సృష్టించారని చెప్పవచ్చు. జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూరు, అమరచింత, దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట, మదనాపురం, కొల్లాపూర్ నియోజకవర్గంలోని పాన్‌గల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లోనూ.. ఆయా ఎమ్మెల్యేలు మూడు రోజుల్లో సుడిగాలి పర్యటనలు చేసుస్తున్నారు.

భోజన విరామం లేకుండా..

శనివారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జిల్లా పరిధిలోని వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లో భోజన విరామానికి సైతం ఆగకుండా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మదనాపురం మండలంలో సుమారు 10, కొత్తకోట మండలం, మున్సిపాలిటీలో గత వారంరోజులుగా నిత్యం అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రజల్లో ఉంటున్నారు.

సకాలంలో పన్ను చెల్లించాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గాయత్రి

ఆత్మకూర్: మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా చేపడుతున్నామని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. శనివారం పురపాలిక కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహకారంతో పట్టణంలో ఇదివరకే రూ.15 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. పట్టణంలోని పది వార్డుల్లో రూ.3కోట్లతో సీసీరోడ్లు, డ్రెయినేజీలను నిర్మించామన్నారు. ప్రస్తుతం రూ.50 లక్షలతో రెండు చెత్త సేకరించే ఆటోలు, ఒక ట్రాక్టర్ కొనుగోలు, పురపాలిక కార్యాలయంలో సీసీ కెమరాల ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్, డస్ట్‌బిన్ల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణాలు, ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని పాలకమండలి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. స్థానికులు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్‌కమార్, మహేశ్వరి, పోషన్న, యాదమ్మ, నాగలక్ష్మి, మండ్లరామకృష్ణ, తబస్సూం మోసీన్, కోఆప్షన్ సభ్యులు కిషన్‌చంద్, రియాజ్‌అలీ, జ్యోతి, షాహీన్‌బేగం, సిబ్బంది ఉన్నారు.

'బీఆర్‌ఎస్ నాయకులకే దళితబంధు'



గోపాల్‌పేట బస్టాండులో రాస్తారోకో చేస్తున్న దళితులు

గోపాల్‌పేట: దళితబంధు పథకం కేవలం బీఆర్‌ఎస్‌లో పనిచేస్తూ గతంలో కార్పొరేషన్ లోన్లు తీసుకొని ఆర్థికంగా ఉన్నవారికే వర్తింపజేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో దళితులంతా ఏకమై దళితబంధు, గృహలక్ష్మి పథకాల ఎంపిక తీరుపై అధికార పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట బస్టాండులో గంట పాటు రాస్తారోకో చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజేష్‌గౌడ్ వద్దకు వెళ్లి ఎంపికలు ఏ ఆధారంగా చేశారని నిలదీశారు. దళితబంధు పథకం ఆర్థికంగా వెనకబడిన వారికి కాకుండా కార్లు, ఇతర బిజినెస్‌లు, ఐదెకరాలకు మించి పొలం ఉన్నవారిని ఎంపిక చేశారని మండిపడ్డారు.

గృహలక్ష్మిలోనూ పేదలకు మొండిచేయి

గృహలక్ష్మి ఎంపికలో సైతం ఇళ్లు ఉన్న వారి పేర్లు రాశారన్నారు. దీనిపై రాజేష్‌గౌడ్ స్పందిస్తూ ఈ విడతలో దళితబంధు లబ్ధిదారుల ఎంపిక అయిపోయిందని, ప్రస్తుతం ఏం చేయలేమన్నారు. మరో విడతలో ఇలా జరగకుండా చూస్తామని చెప్పినట్లు సమాచారం. అనంతరం దళితులు మండల కార్యాలయంలో కూర్చొని నిరసన తెలిపారు. ఇప్పుడు ఎంపిక చేసిన చేసిన వారినే లబ్ధిదారులుగా ప్రకటిస్తే బీఆర్‌ఎస్ నాయకులు దళితులను ఓట్లు అడిగకుండా, దళితవాడకు రాకుండా తీర్మానం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు అంతా ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమ వారికే, గతంలో లోన్లు తీసుకున్న వారి పేర్లే రాసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు ఐదేండ్ల క్రితం మంత్రి నిరంజన్ రెడ్డి గోపాల్‌పేటలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి, ముస్లింల షాదీఖానా నిర్మాణానికి ఒకేసారి శిలాఫలకం వేసి తొందర్లోనే కట్టిస్తామని చెప్పారు. షాదీఖానా పనులు పూర్తి చేసి ప్రారంభించారు. కానీ అంబేడ్కర్ భవన్ ఇప్పటికీ శిలాఫలకం దర్శనమిస్తోందని మండిపడ్డారు. వెంటనే అంబేడ్కర్ భవన నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు.



ఆత్మకూర్‌లో నిరసన తెలుపుతున్న జూరాల గ్రామస్తులు

మిద్దె మీద మిద్దె ఉన్నోళ్లకే..

ఆత్మకూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ తమ లాంటి గరీబోళ్లకు ఇళ్లు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం పెడితే మిద్దె మీద మిద్దె ఉన్నోళ్లకే ఇళ్లు ఇచ్చారని జూరాల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద జూరాల గ్రామానికి చెందిన పేదలు నిరసన తెలిపి తమగోడును వెల్లబోసుకున్నారు. తాము ఎన్నో ఏళ్లుగా గుడిసెల్లోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం తీసుకురావడంతో తమలాంటోళ్లకు న్యాయం జరుగుతుందని ఆశించామన్నారు. దరఖాస్తులు చేసుకున్నామని, అధికారులు వచ్చి గుడిసెలను పరిశీలించి వివరాలను తీసుకెళ్లారని, తీరా చూస్తే ఇళ్లు ఉన్నోళ్లకే గృహలక్ష్మి మంజూరు పత్రాలను ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మణెమ్మ, సత్యమ్మ, మంజుల, వెంకటయ్య, బాలరాజు ఉన్నారు.

అన్ని కులాలను ఆదుకునేది బీఆర్‌ఎస్

ఖిల్లాఘనపురం: రాష్ట్రంలోని అన్ని కులాల ప్రజలకు సమానంగా అభివృద్ధి ఫలాలు అందించేది బీఆర్‌ఎస్ మాత్రమేనని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని సోళీపురంలో రూ.10 లక్షల సీడీసీ నిధులతో నిర్మించిన రజక సంఘం భవనం, రూ.15 లక్షల సీడీసీ నిధులతో నిర్మించిన వాల్మీకి సంఘం భవనాన్ని జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, సర్పంచు పద్మశ్రీ, ఎంపీపీ కృష్ణానాయక్, మండల సింగిల్‌విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన సుమారు 20 మంది కాంగ్రెస్ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ ప్రమోద్, ఏఈ కబీర్‌దాస్, తహసీల్దార్ పాండునాయక్, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు విజయ్, సర్పంచులు శ్రీను నాయక్, బాలాంజనేయులుగౌడ్, నాయకులు బాలీశ్వర్‌రెడ్డి, ఎస్‌వీ రమేష్, వెంకటయ్య, మన్యంగౌడు, కరీం, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలి

పెబ్బేరు రూరల్: నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని చిత్తనూరు వద్ద 500 ఎకరాల్లో నిర్మించిన ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని కుల అసమానతల పోరాట సమితి జిల్లా కన్వీనర్ ఈరపాగ గోవిందు డిమాండ్ చేశారు. ఇథనాల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మహాధర్నా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కంపెనీ రద్దు చేయాలని 54 గ్రామాల ప్రజలు రెండేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో గంధం నాగరాజు, బొల్లి ఆధం రాజు, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేపట్టాలి

ఆత్మకూర్: ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేపట్టి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అజ్జపాగ లక్ష్మణ్, ఆత్మకూర్, అమరచింత మండలాల అధ్యక్షుడు కట్టెలమండి రాజు, అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అలంపూర్ నుంచి మాదిగల విశ్వరూపం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మహాపాదయాత్రకు ఆత్మకూర్ నుంచి నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో అజ్జపాగ మాసన్న, శ్రీను, రాము, జానకీరాం, దండు శ్రీను, కుర్మన్న, వెంకటేష్, భగవంతు, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తాం



పాన్‌గల్‌లో దీక్ష చేస్తున్న ఆశా కార్యకర్తలు

వనపర్తి (పాన్‌గల్): సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు ఆశా కార్యకర్తల సమ్మెను కొనసాగిస్తారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం సమీపంలో ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరాహార దీక్ష శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సేవలు అందిస్తూ 24 గంటలు విధులు నిర్వహిస్తున్న ఆశాలపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదన్నారు. కార్యక్రమంలో రేణుక, సుజాత, మహేశ్వరి, లక్ష్మి, సంధ్య, అరుణ, రజిత, రామేశ్వరమ్మ, అలివేలమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశావర్కర్లు శనివారం మండల కేంద్రంలో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సుజాత, అలివేల, రాధ, రాణి, శివపార్వతి, నీలమ్మ, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ధర్నా చౌక్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శనివారం సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సభ్యుడు నందిమల్ల రాములు మాట్లాడుతూ ఆశాలకు రూ.18 వేల కనీస వేతనం చెల్లించి, అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, మద్దిలేటి, ఆశావర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు బుచ్చమ్మ, సునీత, ఆశాలు బాలకిష్టమ్మ, భాగ్యమ్మ, శ్యామల, దేవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వీపనగండ్ల: మండలంలోని సంగినేనిపల్లికి చెందిన బిజ్జు అయ్యన్న అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మరణించగా బాధిత కుటుంబ సభ్యులకు శనివారం ఎంపీటీసీ ఇందిరకంటి వెంకటేష్, సర్పంచ్ మౌలాలి, గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు కలిసి రూ.18 వేల నగదును అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీరి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, ధనుంజయుడు, రామన్‌గౌడ్, చెన్నారెడ్డి, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: మండలంలోని వై.శాఖాపూర్‌కు చెందిన బాలమ్మ, పెద్దింటి జానకమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ రవికుమార్‌యాదవ్, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి శనివారం గ్రామంలో మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పగుడాల కృష్ణనాయుడు, మరాటి రామకృష్ణనాయుడు, వెంకటయ్య, మరాటి మన్నెం, నాగిరెడ్డి, లక్ష్మణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



సంగినేనిపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్

ఎల్‌ఓసీ అందజేత

పెబ్బేరు రూరల్: మండల కేంద్రానికి చెందిన పటేల్ విష్ణుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరయిన రూ.లక్ష ఎల్‌ఓసీని హైదరాబాద్‌లో మంత్రి నిరంజన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

దుంపాయికుంటలో గుడిసెలు తొలగించండి



దుంపాయికుంట వద్ద గుడిసెలు పరిశీలిస్తున్న తహసీల్దార్

అమరచింత: 22ఏళ్ల కిందట ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలకు పొజిషన్లు చూపాలంటూ 13ఏళ్లుగా లబ్ధిదారులు దుంపాయికుంట స్థలంలో గుడిసెలు వేసుకుని ఆందోళన కొనసాగిస్తున్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించామని, వారికి ఇంటిస్థలాలు ఇవ్వాలంటే లేఅవుట్ చేయించడంతో పాటు ప్లాట్ల నంబర్లు వేయాలని, వెంటనే ఇక్కడి నుంచి గుడిసెలను తొలగించాలని లబ్ధిదారులకు తహసీల్దార్ చాంద్‌పాషా సూచించారు. దుంపాయికుంటలోని గుడిసెల వద్దకు శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లిన తహసీల్దార్ అక్కడే నివసిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వానికి సమస్యను విన్నవించామని, అధికారుల ఆదేశాల మేరకు ఇంటి స్థలాలను కేటాయించడం కోసం లేఆవుట్ ఏర్పాటు అవసరం అన్నారు. త్వరితంగా గుడిసెలు తొలగిస్తేనే స్థలాల గుర్తింపు పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. దీంతో లబ్ధిదారులు, రెవెన్యూ అధికారుల మధ్య వాదోపవాదాలు జరిగాయి.

లబ్ధిదారుల పేర్లు ప్రకటించే వరకు కదలం

దుంపాయికుంటలోని సర్వేనంబర్ 567, 568లోని 14 ఎకరాల భూమిలో లబ్ధిదారుల పేర్లు ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదలమని లబ్ధిదారులు రెవెన్యూ అధికారులకు తెగేసి చెప్పారు. సీపీఎం నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ డిమాండ్లను విన్నవించారు.

క్రీడా వస్తువులు అందజేత



కొత్తకోట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా వస్తువులను శనివారం మండలంలోని అమడబాకుల సర్పంచ్ క్రీడాకారులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శేషిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, హెచ్‌ఎం జమీల్, పీఈటీ రామ్మోహన్ పాల్గొన్నారు.

ఆడపడుచులకు పెద్దన్న కేసీఆర్



చీకరుచెట్టుతండాలో మహిళలకు బతుకమ్మ చీరలు పంచుతున్న సర్పంచ్, ఉపసర్పంచ్ రమేష్‌నాయక్



కేతేపల్లిలో..

వనపర్తి (పాన్‌గల్): మండలంలోని కేతేపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలను శనివారం సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అనిత, ఎంపీటీసీ సభ్యులు శ్యామల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తుందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలను అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులు, హన్మంతురెడ్డి, వెంకటయ్య, బీరయ్య, రాంగోపాల్, మహిళలు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మండలంలోని తోమాలపల్లి, బునాదిపురం గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్‌లు అరుణ, గోవిందమ్మ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, రాజేష్, ఉపసర్పంచ్ శివరాజు, రాములు, మధు, ఎల్లస్వామి, కరుణాకర్, గోవిందు, భరత్‌కుమార్‌రెడ్డి, అబ్బులమ్మ, శారదమ్మ, ఇందిరమ్మ, ఈడ్డి సత్యమ్మ పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): పెద్దమందడి మండలంలోని చీకరుచెట్టు తండాలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక యువతకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధాకృష్ణ, ఉప సర్పంచ్ రమేష్‌నాయక్ పంపిణీ చేశారు. అదేవిధంగా క్రీడాకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రమేష్, మోహన్‌బాబు, గోవింద్, పాండు, శంకర్, రెడ్యా తదితరులు పాల్గొన్నారు



బునాదిపురంలో..

పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

ఆత్మకూర్: పట్టణంలోని పాతమున్సిపాలిటీ కార్యాలయంలో 3,600 మంది మహిళలకు చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవియాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్‌కమార్, మహేశ్వరి, పోషన్న, యాదమ్మ, నాగలక్ష్మి, మండ్లరామకృష్ణ, తబస్సూంమోసీన్, కోఆప్షన్ సభ్యులు కిషన్‌చంద్, రియాజ్‌అలీ, జ్యోతి, షాహీన్ బేగంలు ఉన్నారు.